నేడు కవిసమ్మేళనం

సుభాష్‌నగర్, జూన్ 15 : మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా నేడు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు న్యూ అంబేద్కర్ భవన్‌లో శ్రీశ్రీ వర్ధంతి సభ తోపాటు శ్రీశ్రీయాదిలో కవి సమ్మేళనం, శ్రీశ్రీ గేయాల సంగీత విభావరి నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ సమన్వయ కర్త సిర్పలింగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓయూ ప్రొఫెసర్ ఖాసీం, గౌరవ అతిథులుగా సయ్యద్ రియాజ్, బిల్లా నాగభూషణం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 8897213286 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

రుద్రూర్/ వేల్పూర్, జూన్ 15 : రుద్రూర్‌లోని ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ అక్కపల్లి సుజాతా నాగేందర్ పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేశ్‌బాబు, తహసీల్దార్ వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలోని మోతె హైస్కూల్‌లో కేతరి హరీశ్‌రెడ్డి, చిరంజీవి సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలను శనివారం అందజేశారు. హెచ్ఎం వైద్య గణేశ్, డొల్ల రాజేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐదు రోజుల పాటు ఉచిత యోగా శిక్షణ

రుద్రూర్, జూన్ 15 : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పతంజలి యజ్ఞ సహిత యోగా కేంద్రంలో ఐదు రోజుల పాటు ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు పతంజలి యోగా సమితి అధ్యక్షుడు విశ్వనాథ్ మహాజన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో యోగా, ప్రకృతికి అనుగుణంగా జీవన విధాన శైలి, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం తదితర అంశాలపై ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు అవగాహన కల్పించనున్నామని, ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పోతంగల్‌లో అవగాహన కల్పిస్తున్న హెచ్ఈవో గోవర్ధన్

పోతంగల్, జూన్ 15 : వానకాలం ప్రారంభమైనందున నీరు నిల్వకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఈవో గోవర్ధన్ సూచించారు. మండల కేంద్రంలో వైద్యారోగ్య సిబ్బందితో కలిసి శనివారం పర్యటించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇండ్ల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంఎల్‌హెచ్‌పీ నాగశ్రీ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ టీం దాడి

- **నిర్వాహకురాలు, నలుగురు విటుల అరెస్టు**

వినాయక్‌నగర్, జూన్ 15 : నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ టీం శనివారం దాడి చేసింది. గౌతంనగర్ ఏరియాలోని ఇంటిపై దాడిచేసి, నలుగురు విటులతో పాటు ఓ నిర్వాహకురాలిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి ఐదు సెల్‌ఫోన్లు, రూ. 10 వేల నగదును సీజ్ చేశారు. పట్టుబడిన వారిని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. నిర్వాహకురాలితో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇంట్లో ఉన్న ముగ్గురు మహిళలను సదరం హోంకు తరలించామని పేర్కొన్నారు.

20లోగా 'మిషన్ భగీరథ' సర్వే పూర్తిచేయాలి

- **సిబ్బందికి అధికారుల సూచన**
- **పలు గ్రామాల్లో సర్వే పరిశీలన**

చీమన్‌పల్లిలో సర్వే నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి అవినాశ్

చౌట్‌పల్లిలో మిషన్‌భగీరథ సర్వేను పరిశీలిస్తున్న డీఎల్పీవో శివకృష్ణ

కోటగిరి/ డిచ్‌పల్లి/ ధర్పల్లి/ సిరికొండ/ ఇందల్వాయి/ రుద్రూర్/ మోర్తాడ్/ రెంజల్, జూన్ 15 : జిల్లావ్యాప్తంగా కొసాగుతున్న మిషన్ భగీరథ సర్వేను ఈనెల 20వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులు సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది శనివారం ఇంటింటికీ వెళ్లి నల్లా కనెక్షన్లు, తాగునీటి సౌకర్యాన్ని పరిశీలించారు. వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. కోటగిరి మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి ముజబూర్ బేగ్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు.

ధర్పల్లి మండలంలోని పలు గ్రామాల్లో సర్వే పూర్తయ్యిందని, మేజర్ గ్రామాలైన ధర్పల్లి, హోన్నాజీపేట్, దుబ్బాక, రామడుగు తదితర గ్రామాల్లో ఒక్కో గ్రామంలో ఏడుగురు అధికారుల బృందం సర్వే చేపడుతున్నదని ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. 20వ తేదీలోగా సర్వే పూర్తిచేయాలని అన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్, సుద్దపల్లి, యానంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. మిషన్ భగీరథ నల్లాల ద్వారా సరిపడా నీరు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

సిరికొండ మండలంలోని చీమన్‌పల్లిలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది సర్వే చేపట్టారు. ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్, ఎల్లారెడ్డిపల్లి, అన్సాన్‌పల్లి గ్రామాల్లో చేపట్టిన సర్వేను ఎంపీడీవో అనంతరావు పరిశీలించారు. చంద్రాయన్‌పల్లి, దేవీతండా, రంజిత్‌నాయక్ తండాలో చేపట్టిన సర్వేను ఎంపీవో రాజ్‌కాంత్‌రావు పరిశీలించారు.

రుద్రూర్ మండలంలోని అక్బర్‌నగర్, అంబం గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను డీఎల్పీవో సాయిబాబా పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో సాయిలు, సిబ్బంది ఉన్నారు.

కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలో సర్వేను డీఎల్పీవో శివకృష్ణ పరిశీలించారు. సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రాజాశ్రీనివాస్, కార్యదర్శులు ఉన్నారు. రెంజల్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై శనివారం సర్వే చేపట్టినట్లు ఎంపీవో గౌసుద్దీన్ తెలిపారు. గడువులోగా పారదర్శకంగా సర్వేను పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.

18న సీజ్ చేసిన వాహనాలకు వేలం

వినాయక్‌నగర్, జూన్ 15 : ఎక్సైజ్ సూపరిటెండెంట్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల18న ఉదయం 10 గంటలకు సీజ్ చేసిన వాహనాలను బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు నిజామాబాద్ ఎస్‌హెచ్‌వో దిలీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు పాంగ్రా బోర్గం పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌లో డిపాజిట్లు చెల్లించి, వేలంలో పాల్గొనాలని సూచించారు.

షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ

షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న మేయర్ నీతూకిరణ్

ఖిల్లీవాడి, జూన్ 15 : నగరంలోని ఖిల్లా ఫిల్టర్‌బెడ్ ప్రాంతంలో మున్సిపల్ వాహనాల మరమ్మతుల కోసం షెడ్ నిర్మాణానికి నగర మేయర్ దండు నీతూకిరణ్.. మున్సిపల్ కమిషనర్ మకరంద్‌తో కలిసి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ వాహనాల నిర్వహణ కోసం అవసరమైన రిపేర్లు చేసేందుకు రూ. 43 లక్షలతో షెడ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లందుల మమత, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ ఆనంద్ సాగర్, అసిస్టెంట్ ఇంజినీర్ ఇనాయత్ కరీం పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

- **డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్**
- **డయాగ్నోస్టిక్ హబ్, సఖీ సెంటర్ల తనిఖీ**

డయాగ్నోస్టిక్ హబ్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

ఖిల్లీవాడి, జూన్ 15 : వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్, పాలియేటివ్ కేర్ సెంటర్, సఖీసెంటర్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డయాగ్నోస్టిక్ హబ్‌లలో డెండీ పరీక్ష ఎన్ఎస్-1 స్ట్రిప్స్ 223 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున సరిపడా లాజిస్టిక్స్ తెప్పించుకోవాలని సూచించారు. సెంటర్లలోని రికార్డులను పరిశీలించారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం 24 గంటల్లోగా రిపోర్టులు పేషెంట్‌కు చేరేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లను ఆదేశించారు. అనాథల ఓపెన్ సెంటర్లలో మెరుగైన వైద్యసేవలందించాలని ఆదేశించారు.

రాష్ట్ర వైద్యాఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సచివాలయంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శనివారం కలిశారు. నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, వివిధ విభాగాల్లో సరిపడా వైద్యులు లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వైద్యులను భర్తీ చేసి, దవాఖాన అభివృద్ధికి సరిపడా నిధులు విడుదల చేయాలని కోరారు.

వినాయక్‌నగర్, జూన్ 15

భీమన్ మాస్టర్‌కు ఘన నివాళి

భీమన్ మాస్టర్‌కు నివాళులర్పిస్తున్న శిష్యులు, కళాకారులు

సుభాష్‌నగర్/ ఖిల్లీవాడి, జూన్ 15 : జిల్లాకేంద్రంలోని ద్వారకానగర్ భీమన్ నృత్యానికేతన్‌లో భీమన్ మాస్టర్ 4వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శిష్యులు, సంగీత, నృత్య, జానపద కళాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొట్టమొదటిగా ఇందూరు ప్రాంతంలో శాస్త్రీయ నృత్యాన్ని పరిచయం చేసిన ఇందూరు నటరాజు భీమన్ మాస్టర్ అని వక్తలు కొనియాడారు. భీమన్ మాస్టర్ స్తూపాన్ని పట్టణంలో నిర్మించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. డ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, పేరిణి రాజేశ్, వినయ్, తోట సతీశ్, చంద్రశేఖర్, అంజలి, మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు

సిరికొండ, జూన్ 15 : ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో ఏప్రిల్‌లో నిర్వహించిన రీజియన్ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ అండర్-12 చాంపియన్ పోటీల్లో మండలంలోని సత్యశోధక్ పాఠశాల జట్టు విజేతగా నిలిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నర్సయ్య అభినందించారు. ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు బెంగుళూర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు, గంగారెడ్డి, పీఈటీ అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జూలై 3 నుంచి భాగవత సప్తాహం

సుభాష్‌నగర్, జూన్ 15 : జిల్లాకేంద్రంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో ఉన్న ఉమా మహేశ్వరాలయంలో జూలై 3 నుంచి 10వ తేదీ వరకు భాగవత సప్తాహం నిర్వహించనున్నట్లు ఇందూరు భక్త బృందం ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మేఘరాజ్ శర్మ పండితులు ప్రవచన కర్తగా వ్యవహరిస్తారని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

శుభ్రంగా మారిన కేజీబీవీ పరిసరాలు

మోర్తాడ్, జూన్15: కమ్మర్‌పల్లి కేజీబీవీ సిబ్బందిలో ఒకరికి శుక్రవారం సాయంత్రం పాము కాటు వేసింది. దీంతో కేజీబీవీ ప్రత్యేకాధికారిణి గంగామణి విషయాన్ని కమ్మర్‌పల్లి కార్యదర్శి శాంతికుమార్‌కు తెలియజేయగా పాఠశాల ఆవరణ మొత్తాన్ని జీపీ సిబ్బందితో శనివారం శుభ్రం చేయించారు. డీఎల్పీవో శివకృష్ణ, ఎంపీడీవో రాజాశ్రీనివాస్ సందర్శించారు. పాముకాటుకు గురైన వ్యక్తి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

మహేంద్ర ఎక్స్‌యూవీ 700 కారు ఆవిష్కరణ

కారును ఆవిష్కరిస్తున్న షోరూం ప్రతినిధులు

ఖిల్లీవాడి, జూన్ 15 : జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న మహేంద్ర ఆటో మోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆధ్వర్యంలో మహేంద్ర ఎక్స్‌యూవీ 700 కారును షోరూం సీవోవో డొక్క సాయినాథ్, సేల్స్ మేనేజర్ మల్లికార్జున్ శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. సెవెన్ సీటర్ సామర్థ్యం కలిగిన ఈ వాహనం. .ఎక్స్‌యూవీ 700 వేరియంట్ రూ.14.49 లక్షలు, ఏఎక్స్ 5ఎస్ రూ.16.89 లక్షల్లో అందుబాటులో ఉన్నదని తెలిపారు. లీటరుకు 17 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో డీఈఎం మధుకర్, సీఎక్స్ఎం రవి, సేల్స్ ఆఫీసర్స్ పాషా, సూర్యప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిపల్లి హెచ్ఎంపై ఎంఈవోకు ఫిర్యాదు

ఆర్మూర్‌టౌన్, జూన్ 15: గెజిటెడ్ సంతకం కోసం మామిడిపల్లి ఉన్నతపాఠశాల హెచ్ఎం డబ్బులు డిమాండ్ చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. ఈ మేరకు వారు శనివారం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ ఏరియా అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మామిడిపల్లికి చెందిన ఓ వ్యక్తి తన ఆధార్‌కార్డులో పేరు మార్పు కోసం గెజిటెడ్ సంతకం కోసం స్థానిక హైస్కూల్ హెడ్‌మాస్టర్‌ను సంప్రదించారని తెలిపారు. సంతకం చేయాలంటే తనకు డబ్బులు లేదా వస్తు రూపేణా ఏదైనా ఇవ్వాలంటూ హెడ్‌మాస్టర్ డిమాండ్ చేయడం శోచనీయమన్నారు. సదరు హెడ్ మాస్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

REAL ESTATE

★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

PLOTS for SALE
Peram
దుండిగల్ ORR ప్రక్కన HMDA, RERA Approval కలిగి ఉన్న బల్లు కట్టుకోవడానికి అనువైన లేఅవుట్ ప్లాట్లు అమ్మకానికి కలవు.
బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.
గమనిక: ఈ లేఅవుట్ చుట్టుప్రక్కల గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్, విల్లాస్ ఉన్నవి. మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
Trendz apartments, Gachhibowli
9849 162 168

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బడిబాట

నందిపేట్, జూన్ 15: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బడిబాటలో భాగంగా జిల్లా విద్యాధికారి ఎన్‌వీ.దుర్గాప్రసాద్ శనివారం సందర్శించారు. పాఠశాలలో ఇప్పటివరకు జరిగిన అడ్మిషన్స్, మధ్యాహ్న భోజన నిర్వహణ, ఐఎఫ్‌పీఎస్‌ల నిర్వహణపై సమీక్షించారు. పాఠశాలలో నమోదైన విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎంవో పి. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం వీడీసీ సభ్యులతో సమావేశమై పాఠశాల అభివృద్ధిపై చర్చించారు.

నందిపేట్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న డీఈవో దుర్గాప్రసాద్

వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బోధన్, జూన్ 15: బోధన్ పట్టణంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. పట్టణంలోని జాంకర్ దవాఖానలో వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా.. ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ కొనకల కృష్ణ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ శిబిరంలో ఒక్కొక్కరికీ సుమారు రూ. 5వేల విలువైన వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అనంతరం శ్రీ నగరేశ్వర, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కొత్త రవీందర్ గుప్తా, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ మహాజన్ రాణి, 103 జిల్లా గవర్నర్ గాదె సుదర్శన్ గుప్తా, రీజియన్ చైర్మన్ బెజుగం సతీశ్, జోన్ చైర్మన్ బోంపల్లి రాజు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మకరంద్ జామ్‌కార్, నగరేశ్వర, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ ప్రధాన కార్యదర్శి కంటాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్లకు సన్మానం

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లను శనివారం కమిషనర్ రాజు, చైర్‌పర్సన్ లావణ్య సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్దేశించిన టార్గెట్ ప్రకారం ఇంటి పన్ను వసూలు చేయడంలో బిల్ కలెక్టర్లు ఎంతో కృషి చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో మున్సిపల్ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు.

-ఆర్మూర్ టౌన్, జూన్ 15

నులి పురుగు నివారణ మాత్రలు వేయించాలి

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్

ఆర్మూర్‌టౌన్, జూన్ 15: పట్టణంలోని యూపీహెచ్ సీలో నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జే రమేశ్ హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో ఏడాది నుంచి 19 ఏండ్ల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆయేషా ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్ భట్టు, సిస్టర్స్ అనురాధ, రాజవ్వ, విజయ, కమల, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **సీజ్ చేసిన ఇసుక వేలం:** రెంజల్, జూన్ 15: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుకకు శనివారం వేలం నిర్వహించినట్లు తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. నీలాపేపర్‌మిల్ శివారులో ఈనెల 14న సీజ్ చేసిన 50 ట్రాక్టర్ల ఇసుకకు వేలం నిర్వహించగా.. 61,500 రూపాయలకు వ్యాపారి దక్కించుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు. గిర్దావర్ రవి, సీనియర్ అసిస్టెంట్ అలియాబేగం తదితరులు పాల్గొన్నారు.
- **గోవులను వధించవద్దు:** బాల్కొండ, జూన్ 15 : గోవులను వధిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై గోపి అన్నారు. శనివారం మండల కేంద్రంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. బక్రీద్‌ను పురస్కరించుకొని ఆవులను చంపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.
- **లింబాద్రిగుట్ట ఘాట్ రోడ్డులో ప్రమాదం:** భీమ్‌గల్, జూన్ 15 : మండలంలోని లింబాద్రి గుట్ట ఘాట్ రోడ్డు వద్ద శనివారం జరిగిన ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఘాట్‌రోడ్డు గుండా ఓ టాటాఏస్ వాహనం గుట్ట కిందికి వస్తున్న క్రమంలో గిరి ప్రదక్షిణ రోడ్డు గుండా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొన్నాయి. దీంతో బైక్‌పై ఉన్న ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన యువకుడిని అంబులెన్స్‌లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు.
- **అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టొద్దు:** బోధన్ రూరల్, జూన్ 15: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టరాదని ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. మండలంలోని ఎరాజ్‌పల్లిలో గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేశారు. ఇందులో కొందరు ఇంటి నిర్మాణం చేపడుతున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్డీవో గ్రామాన్ని శనివారం సందర్శించారు. ప్రభుత్వ అనుమతులు వచ్చేవరకు ఎవరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టవద్దని ఆదేశించారు.

'కస్తూర్బా'లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవీపేట, జూన్ 15: మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి రాణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీ హెచ్‌డబ్ల్యూ నర్సింగ్ కోర్సులో 20, సీఈసీలో 30 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులని, విద్యార్థులు నేరుగా తమ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనంతోపాటు పాఠ్య పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవీపేట, జూన్ 15: మండలంలోని అబ్బాపూర్(ఎం) గ్రామంలో శక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కళావతి ఇంట్లోని తన గదిలో నిద్రించగా.. మరో గదిలో ఉంటున్న కొడుకు అరుణ్‌కుమార్ పెట్రోల్ బంక్‌లో డ్యూటీకి వెళ్లగా..అతడి భార్య పుట్టింటికి వెళ్లింది. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని దుండగులు తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. గదిలో ఉన్న బీరువాలో నుంచిరెండు తులాల బంగారు ఆభరణలు, వెండి పట్టీగొలుసులు ఎత్తుకెళ్లారు.ఉదయం లేచి చూసే సరికి తాళం ధ్వంసమై, బీరువాలోని అభరణాలు చోరిక గురైనట్లు గుర్తించారు. దీంతో కళావతి, కుమారుడు అరుణ్ ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువకుడిపై బీరుసీసాతో దాడి

ఆర్మూర్‌టౌన్, జూన్ 15: బీరు సీసాతో ఓ యువకుడి గొంతు కోసిన ఘటన పట్టణంలో శనివారం చోటుచేసుకున్నది. నవనాథ్ సిద్ధుల గుట్ట వెనుక, ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్లే దారిలో బీహార్‌కు చెందిన సోనుకుమార్‌పై గుర్తు తెలియని దుండగులు శనివారం సాయంత్రం దాడిచేసి బీర్ సీసాతో గొంతు కోశారు. దీంతో సోనుకుమార్‌కు తీవ్ర గాయాలు కాగా..స్థానికులు 108 అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉండగా..దాడికి గల కారణాలు తెలియ